పదవ తరగతి
భౌతిక శాస్త్రము
పీరియడ్ పథకములు

# అధ్యాయం - 02 : రసాయన చర్యలు - సమీకరణాలు

**పీరియడ్ పథకము-07 :** నిత్య జీవితంలో ఆక్సీకరణ ప్రభావం

క్షయం - ఆహార పదార్థాల మరియు లోహాల క్షయం

క్షయం - కారణాలు - నివారణ

| విషయ విశ్లేషణ | తరగతి గది వాతావరణం | బోధనాభ్యసన పరికరాలు |
|---|---|---|
| **నిత్య జీవితంలో ఆక్సీకరణ ప్రభావం:**<br>* ఆపిల్‌ను కోసినపుడు కొద్ది సేపటిలోగా అది గోధుమ రంగులోనికి మారుతుంది.<br>* ఇనుము ఆక్సీకరణం చెందితే అది గోధుమ రంగులోకి మారుతుంది.<br>* బాణాసంచా కాలడం కూడా ఆక్సీకరణ చర్యయే.<br>* అరటి పండు లేదా బంగాళా దుంపను కోసినపుడు వాటిలోని పాలీఫనాల్ ఆక్సిడేజ్ లేదా టైరోసినేజ్ ఎంజైం ఆక్సిజన్‌తో చర్య చెంది గోధుమ రంగులోనికి మారుతుంది.<br>* ఆక్సిజన్ లేని నీరు మరియు పొడి గాలిలో ఇనుము ఆక్సీకరణం చెందదు. వెండి మరియు రాగి పాత్రలు త్రుప్పు పడతాయి. | **చర్చ మరియు వివరించుట:** నిత్య జీవితంలో ఆక్సీకరణ ప్రభావాన్ని గురించి | Photos |
| **క్షయం - ఆహార పదార్థాల మరియు లోహాల క్షయం:**<br>కొన్ని లోహాలను తేమగల గాలికి లేదా కొన్ని ఆమ్లాల సమక్షంలో ఉంచినపుడు లోహఆక్సైడులను ఏర్పరచడం ద్వారా అవి వాటి మెరుపుదనాన్ని కోల్పోతాయి. ఈ చర్యనే క్షయం చెందడం అంటారు. nagamurthy.weebly.com<br>(i) ఇనుము క్షయం చెందితే అది గోధుమ రంగులోకి మారుతుంది. ఇదే ఐరన్ ఆక్సైడ్ ($Fe_2O_3$).<br>$4Fe + 3O_2 \rightarrow 2Fe_2O_3$<br>(ii) వెండి క్షయం చెందితే అది నలుపు రంగులోకి మారుతుంది. ఇదే సిల్వర్ సల్ఫైడ్ ($Ag_2S$).<br>$4Ag + 2H_2S + O_2 \rightarrow 2Ag_2S + 2H_2O$<br>(iii) కాపర్ క్షయం చెందితే అది ఆకుపచ్చ రంగులోకి మారుతుంది. ఇదే కాపర్ ఆక్సైడ్ ($Cu_2O$).<br>$4Cu + O_2 \rightarrow 2Cu_2O$ | **చర్చ మరియు వివరించుట:** నిత్య జీవితంలో ఆక్సీకరణ గురించి మరియు దాని ప్రభావాల గురించి వివిధ లోహాలు ఏ విధంగా ఆక్సీకరణం చెందుతాయో ప్రశ్నించును. కారణాలను విశ్లేషించును. | Photos |
| **క్షయం - కారణాలు - నివారణ:**<br>లోహక్షయమును నివారించడానికి లోహ తలంపై పూతగా పెయింట్‌ను వేయడం, నూనెను పూయడం, గ్రీజును పూయడం, క్రోమియంను పూతగా వేయడం, గాల్వనైజింగ్ లేదా మిశ్రమ లోహాలను తయారు చేయడం ముఖ్యమైనవి<br>+స్వచ్ఛమైన ఇనుము మృదువుగా సాగదీయుటకు వీలుగా ఉంటుంది. ఇనుముకు క్రోమియం, నికెల్ మరియు కార్బన్ వంటి పదార్థాలను కలపడం వల్ల దాని నాణ్యతను పెంచవచ్చు. (గట్టితనం, మెరుపు...)<br>+వీటి మిశ్రమమే స్టెయిన్‌లెస్ స్టీల్<br>+ఇనుముకు క్రోమియం పూత వేయడం<br>+ఇనుమును గాల్వనైజింగ్ చేయడం | **చర్చ మరియు వివరించుట:** నిత్య జీవితంలో లోహక్షయమును నివారించడానికి మార్గాల గురించి మరియు లోహాలను ఆక్సీకరణ ప్రభావం నుంచి ఏ విధంగా కాపాడాలో చర్చించును. | Photos |

NAGA MURTHY- 9441786635
Contact at : nagamurthysir@gmail.com
Visit at : nagamurthy.weebly.com